# కుజ దోషం జీవితంలో ఎలాంటి పరిస్థితి కలిగిస్తుంది:

1. లగ్నంలో కుజ దోషం ఉన్నప్పుడు, పెళ్లి జరగటమే మహా కష్టాతి కష్టం. ఒకవేళ దైవానుగ్రహంతో, ఎదో పుణ్యంతో పెళ్లి అయినప్పటికీ, భార్యాభర్తలు, ఒకే ఇంట్లో విడి విడిగా తింటూ, విడి విడిగా నివసిస్తూ, నిరంతరం పరమ శత్రువుల్లా ఎవరి వారే జీవితం గడుపుతారు. దీని వలన ఇంట్లో కొందరికి, కొందరు బయట వారికీ కూడా, ఎదుటి ఈ గొడవలు కాలక్షేపంగా బ్రతుకుతుంటారు. వారికి, వీరు ఎంతో మనః బాధ పడుతుంటే, అలాటివి, బయట వారికి వినోదంగా మారి, చివరకి నవ్వులపాలవుతారు.

2. రెండవ స్థానంలో కుజ గ్రహం ఉంటే, కుటుంబంలో జరగకూడని అనేక తీవ్ర వినాశాలు జరుగుతుంటాయి. ఇవి ఎక్కువగా వర్ణించి వివరించలేరు కానీ ధనం, మానం, ప్రాణం, వీనికి తీవ్ర హాని జరిగేది కేవలం కుజ దోషం వల్లనే. స్త్రీలను అపహరించారు అంటే, ఆ సమయంలో ఆ బాలికకు తప్పక కుజ దోషం ఉన్నట్లు ఎన్నో జాతకాలు పరిశీలించాక, అది నిజమే శాస్త్రంలో ఎట్టి పరిస్థితుల్లో పొరపాటు మాట ఒక అక్షరము ఉండదన్న సత్యం నిరూపితమైనది.

2 వ స్థానంలో, కుజుడు ఉన్నప్పుడు- ఆ జాతకం గల వారికి ముందే ఇలాగ నిర్ణయింప బడిపోతాయి.

1. విద్య ఎలా ఉంటుంది - (సరిగా ఉండకపోవచ్చు)

2. కుటుంబం - (కలతలతో నిండి ఇల్లు)

3. మీ మాట - (విలువ లేకుండా మీ పిల్లలు మీ ఇంట్లో వారే కేర్ చెయ్యక, నిర్లక్ష్యం చూపిస్తారు)

4. మీ ధనం - (వ్యాపార ఉద్యోగ ప్రయత్నాలు, ఎంతో శ్రమ పడ్డా, ఫలితం చాలా తక్కువే, జీవితంలో గొప్ప ఎదుగుదలా, అందరిలో గ్రేట్ గ ఎదగలేకపోవచ్చు.

కొందరికి కుజ గ్రహం 2 వ స్థానంలో ఉంటే, కల్యాణం ఎంతో ఆలస్యం అవుతుంది. ఎంతో ప్రయాస, ఎంతో వ్యయం, అతి కష్టం మీద వివాహం కాదు. మరి కొన్ని సార్లు, ఏమవుతుందంటే, వివాహమునకు ముహూర్త లగ్నం పెట్టుకొని, అంతా నిర్ణయమై పోయి ఉంటుంది. పెళ్ళికి ఇద్దరూ సిద్ధమై, ఒక ప్రదేశంలో కూర్చొని ఉంటారు కూడా; కానీ ....., తీరా పెళ్లి కొన్ని నిముషాల ముందు, ఏదో మనః స్పర్ధ వచ్చి, కేవలం ఒక నిముషం లో సైతం, కుజ దోషం పెళ్లిని ఆపివేసి, అందరి కళ్ళలో నీరు చూస్తుంది.

ఒకవేళ, ఏదో పుణ్యం వల్ల, గ్రహ బలం వలన, వివాహం పూర్తి అవుతుంది. కానీ సంతానం ఎంత కాలమైనా కలుగదు. ఒకవేళ అనేక విధాల ప్రయత్నించి, ఎలాగో, పూజలు, పుణ్యాలు, వ్రతాలు చేసి, హోమాల ఫలితంగా సంతానం కలిగినా, వారు పుట్టి పెరిగి పెద్దయిన తరువాత, వారిని పెంచలేక, చదివించలేక, వారికి ఏ శుభ కార్యం, వివాహం చెయ్యలేక పైగా వారు తెచ్చే అనేక ప్రోబ్లమ్స్ కి తట్టుకోలేక బ్రతుకు తీవ్ర

భారమవుతుంది. దీనికి రెమిడిగ, దీపావళి 3 రోజులు, శ్రీ లక్ష్మికి ప్రియమైన దినాలు. ఇంట్లో మద్యపానం చెయ్యకుండా 1 పూట రాత్రి ఉపవాసముండి, శ్రీ ధన లక్ష్మి దేవి కోసం హోమము సాయంకాలం 6 గం - 9 గం. లోపులో చేయాలి.

## కుజ దోష నివృత్తి చేసుకొని, శ్రీ ధన లక్ష్మి కటాక్షంతో ధన యోగం పొందుట:

1. **కుజ దోష బాధ ఎలా ఉంటుంది:** కుజ అనగా మంగళ గ్రహం. ఈ గ్రహానికి సంబందించిన దైవం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి.

2. ఈ సంవత్సరం మరలా 3 కాల సర్ప దోషములు వచ్చాయి. ఇలాటి సమయంలో కుజ బాధ ఉంటే ఎలా ఉంటుంది.

3. కుజ దోషం ఉంటే ఇంట్లో ఈ కింది విధమైన వాతావరణం కనిపిస్తుంది.

4. పెళ్ళయిన మొదట్లోనే, ఇరువురు బద్ద శత్రువుల్లా గ పోట్లాడుకుంటున్నారా? జీవితం నరకం అనిపిస్తుందా?

5. విడాకులు తప్పనిసరి అనిపిస్తుందా?

6. భర్త అభిమానం, అనురాగం లేదా? కోపంగా ఉన్నాడా?

7. కొన్ని సార్లు స్త్రీ, పురుషులకు వివాహం బాగా ఆలస్యం అయి వేదనగా, దిగులుగా ఉన్నదా?

8. భర్త త్రాగుతూ, అమాయకురాలైన భార్యను వేదిస్తున్నాడా?

9. మీ భార్య మీ మాట లెక్క చేయకుండా ఖర్చులు పెడ్తూ తన నచ్చినట్లు స్వేచ్ఛగా, బయటకు తిరుగుతూ ఉందా?

10. మీరిద్దరూ పరస్పరం ఒకరి మీద ఒకరు గౌరవం లేకుండా ఉన్నారా?

11. మీ పిల్లలు మీతో ప్రమేయం లేకుండా, మీ జోక్యం ఏమాత్రం లేకుండా, తమ పెళ్లి తామే చేసుకుంటే, వారికి కుజ దోషం ఉన్నట్లే. వారి పెళ్లి తర్వాత మనస్పర్ధలతో సంపాదన లేక, శాంతి లేకుండా ఉన్నారా?

12. విడిపోయిన మీ పిల్లల విషయంలో ఆవేదనతో ఉన్నారా?

13. మీ కాలేజి చదివే పిల్లలు ఇంట్లో తల్లిదండ్రులను గౌరవించటం, మీ మాటలు లెక్క చేయకుండా, తిరస్కరిస్తున్నారా?

14. తండ్రి పూర్తిగా అసమర్ధతో ఉండి, పిల్లల్ని పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా ఉన్నారా? స్త్రీ ఒక్క దానికే ఇల్లు నడపటం, అన్నీ తానే చేయటం కష్టంగా ఉందా?

15. మీ వ్యాపారంలో భాగస్థులు, ఇదివరకు, మీరు ప్రాణ మిత్రులుగా ఉండి, ఇపుడు పరమ శత్రువులై, విడిపోయి కొట్టుకొంటున్నారా?

16. మీరు పని చేసే చోట, మీ ఇంట్లో, మీరు ఎక్కడ ఉన్నా, అక్కడ తరచూ అశాంతిగా కలహం చూస్తున్నారా? ఇది కుజ దోషమే కదా.

17. మీరు ఎవరితో కలవలేరా? మనిషిని మెప్పించి మాట్లాడలేరా? కోపమం అసహనం ఎక్కువగా ఉందా?

18. అప్పుడప్పుడూ; లేక ఎప్పుడూ ఏడుస్తున్నారా?

19. ధనం ఎంతో సంపాదిస్తున్నా, చివరికి ఏమైపోతుందో తెలియటం లేదా?

20. మీ భర్త పెద్ద వాయిస్ తో ప్రతి దానికీ, కంట్రోల్ చేస్తూ, డామినేట్ చేస్తున్నారా? సరియైన ఆదరణ లేదా? మీరు ఎప్పుడూ కన్నీళ్లు పెడుతున్నారా? మీకు ఆ ఇంట్లో మాట్లాడే స్వాతంత్ర్యం ఉన్నదా?

21. చేతిలో ఏమాత్రం ధనం లేకుండా, సహాయం చేసే దిక్కు లేక, అలమటిస్తున్నారా? ఉద్యోగం లేదా?

22. ఉద్యోగంలో అడ్జస్ట్ కాలేక పోతూ, తరచూ ఉద్యోగం మారుతూ అస్థిరంగా, శాంతి లేకుండా ఉన్నారా?

23. బిజినేస్ లో మోసపోయారా?

24. బిజినెస్ లో అంతా నష్ట పోయి, అంతా డిప్రెషన్ లో ఉన్నారా?

25. మీకు మెడిటేషన్ చేసే అలవాటు ఉంటే, పై ప్రతి సమస్యకి, మీరు మరీ తీవ్రంగా దుఃఖించకుండా, చాలా బ్యాలేన్స్ గా ఉండగలరు.

26. మెడిటేషన్ లేకున్నా, ఏదన్నా పూజ, ఇత్యాదులున్నా, ఎన్ని కష్టాలున్నా, మీరు అంత దిగులు పడక, కొంత ధైర్యంగా ఉండగలరు. ఇలాగ కుజ దోషం వేల రకాల మానసిక, బౌతిక జీవితం అస్తవ్యస్తం చేస్తుంది.

## అసలు కుజ దోషం అంటే అర్థం ఏమిటి?

మనిషి పుట్టినప్పుడు ఏ స్థానంలో ఏముందో అనే విషయం ఎలా తెలుస్తుంది. అనగా?

1. లగ్నం-1 (లో) వ స్థానంలో, అనగా లగ్నంలో ఉండి, 1,2,3,4,7,8,12 స్థానాల్లో, కుజ గ్రహం ఉంటే, ఆ జాతకులకు "కుజ" దోషం ఉన్నట్లే.

### ఏ లగ్నాలను కుజుడు బాధ పెట్టడు?

1. కర్కాటక, 2. సింహ ఈ రెండు లగ్నాలకు కుజ గ్రహం ఎక్కడ ఉన్నా, నెగటివ్ శక్తి పంపదు. అందువలన సింహ, కర్కాటక లకు ఎంత మాత్రం కుజ దోషం ఉండదు.

## కుజ దోష నివారణకు ఏ రాశులు ఏం చేయాలి?

1. విష్ణువునకు - శయ్యగా

2. ఈశ్వరునికి - అలంకారంగా, నాగ జాతి అంతా ఈశ్వరుని శరణు జొచ్చారు. అందుకే ఆభరణములుగ, శరీరమంతా ధరించి, అభయం ఇచ్చారు.

3. గణేశునికి - నాగ యజ్ఞోపవీతముగా

4. కుమార స్వామికి - పెంపుడు ప్రాణిగా (పెట్)

5. మానసా దేవికి - ఆభరణములుగా

6. నాగ భూషణి దేవి - నాగా భరణాలుగా ఈ నాగ జాతి ప్రసిద్ధి చెందినది.

గణములు మొత్తం - 7 గణములున్నవి.

1. దేవ గణం 2. రాక్షస గణం 3. పితృ గణం 4. యక్ష గణం

5. గంధర్వ గణం 6. నాగ గణం 7. మానుష గణం

ఇందులో మనిషికి నాగ జాతికి మైత్రీ బంధం కలిగినది.

కాల సర్ప దోషాలు ఒక్కటి కాదు, ఇందులో దాదాపు 12 రకములున్నవి. ఈ కాల సర్ప దోషాల గురించి, నాగ ప్రాశస్త్యము గురించి, పార్వతీ దేవి ప్రశ్నించగా, శ్రీ మహాదేవులు స్వయంగా తెలియ చేశారు. “మానవ శరీరరం లో షట్ చక్రాలు, ఇమిడి ఉన్న తీరు అత్యంత విచిత్రమైనది. ఈ చక్రాలన్నింటినీ దాటుకుంటూ, మిక్కిలి వేగంగా, సహస్రారం చేరుకునే, తీరు

1000 పడగల పెద్ద నాగులా ఉంటుంది. పార్వతీ" అంటూ మహాదేవులు వివరించారు. శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఘోర తపస్సు చేసి, ఆత్మ జ్ఞానం, పరిపూర్ణ మేధో వికాసం పొందిన బ్రహ్మ జ్ఞాని. అందుకే శ్రీ కుమార స్వామిని సర్పాకృతి గ ఆరాధించే ఆచారం వేల వేల సం. ల క్రితమే భారత దేశంలో ఉన్నది. అందుకే భక్తులు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని శ్రీ సర్ప రూపిగా కొలుస్తుంటారు.

## కుజ దోషం వలన కలిగే ఆర్థిక భాధలకు ఏ పరిహారం చెయ్యాలి:

ఈ జగత్తు అంతా ధనం పై ఆధారపడి జీవిస్తుంది. ధనమే కావాలి అందరికి. అందుకు ఏమి చెయ్యాలి. దీపావళి 3 రోజులు శ్రీ మహాలక్ష్మి భూమి పైకి దిగి వచ్చి, ప్రసన్నురాలై, దారిద్ర్యం తో, కష్టాలతో బాధపడుతున్న వారిని, కరుణించాలనే కరుణామృత హృదయంతో వస్తుంది. ఆ సంధ్యా సమయంలో, శ్రీ మహా లక్ష్మి దేవిని తనకు ధన యోగం పట్టడము కోసం, శ్రీ ధన లక్ష్మి మహా యోగ మంత్రాలతో హోమం చేస్తే, శ్రీ మహా లక్ష్మి దేవి ప్రీతురాలై, విశేష ధన యోగం కలిగిస్తుంది. మానవులకు వారి కోర్కెలు నెరవేరాలంటే, దీపావళి 3 దినాలు, 1 పూట మాత్రమే వెజిటరియన్ ఆహారం తీసుకుని, సంపుటిత శ్రీ సూక్తం పటించుకోవాలి. ఉ. 1 సారి, తర్వాత సాయంకాలం శ్రీ మహాలక్ష్మి ధనం ప్రసాదించుట కోసం శ్రీ ధన లక్ష్మి విశేష హోమం, సాయంకాలం శ్రీ లక్ష్మి దేవి వచ్చే సమయంలో

చేసుకోవాలి. హోమానికి శ్రీ లక్ష్మీ దేవి అత్యంత శీఘ్రంగ ప్రసన్నమవుతుంది. మరియు

**శ్రీ దీప ప్రజ్జ్వలన లక్ష్మీ కటాక్ష యోగం:**

ఈ దీప ప్రజ్జ్వలన శ్రీ లక్ష్మి యోగము "సిద్ధించును". దీపావళి 3 రోజులు.

1. దీపాలు వెలిగిస్తే, 1 దీపం ఒక జన్మను, ఆ జన్మ కర్మను పరిహారం చేస్తుంది.

**1. మొదటి రోజు:** 108 దీపాలు, అన్నీ కలిపి ఒక పాత్రలో, దీప పాత్రలో ఉంచి, దానిలో 'విప్ప' నూనె తో దీపాలు - 108 దీపాలు - ఒక దీపం లాగా పెద్ద దీపం చేసి, అన్నీ కలిపి, ఒకసారి వెలిగించి, దేవికి, ఆయా భక్తుల పేరు మీద సమర్పింపబడుతుంది.

**2. రెండవ రోజు:** 216 వత్తులు దీప కుందేలో ఒకే వత్తిగా చేసి, వేసి, అందులో విప్ప నూనె పోసి, ఈ విప్ప నూనె గడ్డ కట్టిన నేయి లాగా ఉంటుంది. దీపావళి లో ఈ నూనె తో దీపాలు వెలిగిస్తే, కలిగే పుణ్యం వర్ణనా తీతమైనది.

**3 వ దినము:** 324 వత్తులు కలిపి ఒక వత్తి చేసి దీనిని విప్ప నూనె (నేయి వలె ఉంటుంది). ఈ నూనె ఇళ్ళలో వెలిగించరాదు. శక్తి పీఠంలలో, శివాలయములలో మాత్రమే వెలిగిస్తారు. ఈ దీపం భరించే శక్తి, ఈ రెండు స్థానాలకు మాత్రమే ఉన్నది.

ఈ 3 దినాలు ఇలాగ వెలిగించే, దీపాల వల్ల శ్రీ అష్ట లక్ష్మి దేవి కృప వలన, 3 దినాలు, దీపావళి

1. ధన్ తేరస్ (ధన త్రయోదశి) ఈ దినం పేరే. శ్రీ లక్ష్మి దేవి ధనం ప్రసాదించే త్రయోదశి. మానవునికి కర్మ నశిస్తే, శ్రీ ధన లక్ష్మి యోగం సిద్ధించి, ధనం ఫ్లో బాగా ఉంటుంది. అశాంతి తగ్గి, జీవితం సుఖమయం అవుతుంది.

అనేక మంది పడక గదిలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు సేవిస్తుంటారు. అలా సేవిస్తే, దాని వలన, వారి వ్యాపారం, ధనం, గౌరవం నశిస్తుంది. ఆయువు తగ్గుతుంది. అష్ట దారిద్ర్యం చుట్టుకుంటుంది. ఎంత పెద్ద ఆస్తులున్నా, క్రమంగా ఎలా మాయం అవుతాయో తెలియదు. మంచు వలె కరిగిపోతాయి. దీనికి రేమిడి శాస్త్రాల్లో చెప్పబడినది. సుఖమయ జీవితం తిరిగి రావాలంటే, దీపావళి 3 రోజులు శ్రీ కృష్ణ, శ్రీ మహా లక్ష్మి పూజలు సాయంకాలం, శ్రీ లక్ష్మి యజ్ఞం చేయాలి. విప్ప నూనె తో మాత్రమే దీపం వెలిగించాలి. ఇలా ఎవరు శ్రీ ధనలక్ష్మి యోగం కొరకు, హోమాలు చేసి, ప్రతిరోజు 3 రకాల దీపాలు, విప్ప నూనెతో వెలిగించిన వారికి పై దోషాలు నశించి, కర్మ నశించి శ్రీ లక్ష్మి అనుగ్రహం కలుగును.